ఆరు నెలలుగా అరిగోస

మూతపడిన జీపీ వాటర్‌ప్లాంట్
- మరమ్మతుకు నోచుకోని పరిస్థితి
- ఇబ్బందుల్లో ఇబ్రహీంపూర్ ప్రజలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు


మూసి ఉన్న గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్

రఘునాథపల్లి : నిధులు లేక మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఆరునెలలుగా మరమ్మతుకు నోచుకోవడం లేదు. దీంతో గ్రామస్తులు రోజు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ప్లాంట్ మూసివేయడంతో ఇతర గ్రామాల నుంచి నీరు తెచ్చుకునే దుస్థితి ఉందని వాపోతున్నారు. 2012లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. 2018 వరకు పనిచేసింది. గ్రామ పంచాయతీ పాలకవర్గాల సమావేశాలకు ఇబ్బందిగా మారడంతో 2019లో దానిని వొర్రెగడ్డలోని ప్రధాన రోడ్డుకు ఓ వ్యక్తి స్థలాన్ని లీజుకు తీసుకొని అందులో షెడ్ వేసి నల్లా కనెక్షన్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించారు.వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన మొదలు 2024 వరకు పనిచేసి. అనంతరం పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడం, ప్లాంట్‌లోని యంత్రాలు పని చేయక పోవడంతో సదరు వ్యక్తి పట్టించుకోలేదు. దీంతో ఆరు నెలలుగా వాటర్ ప్లాంట్‌ను పని చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ మరమ్మతు చేయాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపిన నిధులు లేవని చెబుతున్నాడని వాపోతున్నారు. ఫతేషాపూర్ గ్రామానికి వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ప్లాంట్‌ను మరమ్మతు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నర్సింహను వివరణ కోరగా పంచాయతీలో నిధుల కొరత కారణంగా వాటర్ ప్లాంట్ మరమ్మతు చేయలేక పోతున్నామని, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

నీళ్లకు పక్క ఊరికి వెళ్తున్నాం..



వాటర్ ప్లాంట్ మరమ్మతుకు రావడంతో తాగునీటి కోసం రోజు పక్క గ్రామానికి వెళ్లాల్సి వస్తుంది. కొందరు నల్లానీరే తాగుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వాటర్ ప్లాంట్‌కు రిపేర్ చేయించాలి.

- దొరగొల్ల కుమార్, ఇబ్రహీంపూర్

వినియోగంలోకి తేవాలి



గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్ ఆరు నెలలుగా మూసి వేయడం సరికాదు. యంత్రాలు తుప్పు పట్టి పాడవుతున్నాయి. ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలి.

- ఉప్పోజు పోతులూరి, ఇబ్రహీంపూర్

దొడ్డి కొమురయ్య యువతకు ఆదర్శం

కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్


దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణలో సంపత్

బచ్చన్నపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ చేవెళ్లి సంపత్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొన్నె గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఒగ్గుడోలు కళాకారులు, మహిళలు బోనాలు, కోలాటాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె నర్సింహ, మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య, ఎంటి శ్రీనివాస్, చేవెళ్లి మధు, జాయ మల్లేష్, చొదరిపెల్లి శేఖర్, బండ చంద్రమౌళి, మేకల మల్లేశం, బేజాడి సిద్దులు, రాజు, సురేష్, సతీష్, రమేష్, మహేష్, సంపత్, సిద్దిరాములు, అనిల్ పలువురు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి


స్టేషన్‌ఘన్‌పూర్: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


బచ్చన్నపేటలో.. మండల కార్యదర్శి వెంకటేష్


మరిగడిలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

జనగామ రూరల్ /స్టేషన్‌ఘన్‌పూర్/ బచ్చన్నపేట/ జఫర్‌గఢ్: భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని పలువురు సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అయా మండలాల్లో భగతసింగ్ వర్ధంతిని నిర్వహించారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జీవితాలు నేటి యువతకు ఆదర్శనీయమని సీపీఎం స్టేషన్‌ఘన్‌పూర్ మండల కార్యదర్శి మునిగెల రమేశ్, బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, జఫర్‌గఢ్ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, జనగామ సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్ అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని స్థానిక సీపీఎం కార్యాలయాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశం కోసం నిస్వార్థమైన సేవలు అందించిన మహానీయుడని కొనియాడారు.

క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి సాయం



దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లికి చెందిన వారాల కొమురయ్య ఇటీవల మృతిచెందాడు. కాగా అతడి కుమారుడు పరమేష్‌తో కలిసి 2009–10 పదోతరగతి చదివిన మిత్రులు బియ్యం, నిత్యావసర సామగ్రి ఆదివారం అందజేశారు. జోగు మహేందర్, రచ్చ సాయి, ఎర్రం రాము, రాపాక జగన్, నోముల సాగర్, సురేష్, జిటెంగి కుమార్, గోపాలుదాసు మహేష్, వారాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



బచ్చన్నపేట : ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు దోహదపడతాయని నర్మెట సీఐ అబ్బయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులకు చలివేంద్రాలు అనుకూలంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, మెంబర్లు ఆముదాల మల్లారెడ్డి, నూకల నర్సిరెడ్డి, రమేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అంజనేయులు, మహేష్, అజీమ్, ఎద్దు నాగయ్య, పలువురు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలి



చిల్పూరు : బోర్లు, బావుల్లో నీరు అడుగంటి పోవడంతో పంటలు ఎండిపోతున్నందున తక్షణమే రిజర్వాయర్ల నుంచి సాగునీరు విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పల్లగుట్టలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాయకులు వేల్పుల సంపత్, సాదం వేణు, కన్నెబోయిన రవి, సంతోష్, చిర్ర వెంకటేశ్వర్లు, బండి రమేష్, సాంబరాజు, కార్తీక్, రామస్వామి, మహేష్, నితీష్ పాల్గొన్నారు.

వరకవి సిద్ధప్ప వర్ధంతి

జనగామ రూరల్ : జిల్లా కేంద్రంలో హిందూ కుమ్మర శాలివాహన ప్రజాపతి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజయోగి వరకవి సిద్ధప్ప ప్రజాపతి వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు జివిలికపల్లి నరహరి మాట్లాడుతూ.. వరకవి సిద్ధప్ప సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో 1903లో జన్మించారని 1984, మార్చి 23న జీవ సమాధి పొందారని పేర్కొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి

- ముదిరాజ్ మహాసభ నాయకుల వినతి


ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్ : ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ముదిరాజ్ మహాసభ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నీల గట్టయ్య మాట్లాడుతూ..కులగణన సర్వేలో ముదిరాజ్‌లే ఎక్కువ ఉన్నారని, అలాంటి ముదిరాజ్‌లు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. అన్ని రంగాల్లో వెనుబడిన ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చేలా కృషి చేయాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

జనగామ : జిల్లా కేంద్రంలోని మూలబావి కాలనీలో శ్రీ పోచమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నిర్వహణలో గణపతి పూజ, పుణ్యవచనం, అంకురార్పణ, వాస్తుపూజ, వనగ్రహ పూజ, సర్వతోభద్ర మండపారాధనలు నిర్వహించారు. శ్రీ పోచమ్మ అమ్మవారికి పూర్ణకుంభ, పంచామృత ఫలరస అభిషేకాలు చేశారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న శివరాజ్‌యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న చౌడ రమేష్

- జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్

స్టేషన్‌ఘన్‌పూర్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణ అధ్యక్షతన ఆదివారం 'ఒకే దేశం,ఒకే ఎన్నిక–బీజేపీ దృష్టికోణం' కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శివరాజ్ యాదవ్ మాట్లాడారు. దేశ ప్రజల అభ్యున్నతికి, ముందు తరాల మనుగడ కోసం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న కీలకమైన నిర్ణయాలు ప్రజలకు శాశ్వత మేలు చేకూరుస్తాయన్నారు. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఖర్చులను తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇనుగాల యుగేందర్‌రెడ్డి, కత్తుల రాజుయాదవ్, వైట్ల రమేష్, రడపాక ప్రదీప్, బూర్ల విష్ణు, కృష్ణమూర్తి, రాజేష్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, సంపత్, అశోక్, యాకయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జమిలితో ఆర్థిక భారం తగ్గుతుంది

తరిగొప్పుల : జమిలి ఎన్నికల వల్ల ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు ఆర్థిక భారం తగ్గుతుందని, దేశంలోని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికలే శరణ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌడ రమేశ్ అన్నారు.మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం మండలకేంద్రంలో ఒకే దేశం,ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడ రమేష్ మాట్లాడుతూ అనునిత్యం ఎన్నికల జరగడం వల్ల అవినీతి పెరిగిపోతుందని, వ్యక్తిగత స్వార్థప్రయోజనాలకు ఎన్నికల వ్యవస్థను వాడుకునే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పజ్జూరి లక్ష్మీనర్సయ్య, ఐలోని అంజిరెడ్డి, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, రాంబ్రహ్మచారి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, పెదబోయిన రాజు, సతీష్, చిలువేరు వెంకటేష్, అరవింద్, కనకరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

దేవరుప్పుల : బీజేపీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని రామరాజుపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు పెద్ద గొని రాజు అధ్యక్షతన పలు పార్టీల నుంచి బీజేపీలో చేరారు. కార్యక్రమంలో అశోక్ గౌడ్, రాజుయాదవ్, సందీప్, అన్వేష్ నాయక్ పాల్గొన్నారు.


జనగామ రూరల్: సమ్మేళనంలో పాల్గొన్న 2016-17 పూర్వ విద్యార్థులు


చిల్పూరు: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ రూరల్ : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల (బాలురు), ధర్మకంచ 2016–17లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కిరణ్, ఇందు, నరసింహులు, కార్తీక్, నరేందర్, రూప్‌సింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొన్నె పాఠశాలలో..

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె ఉన్నత పాఠశాలలో 1993–94లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువులు చెప్పిన గురువులు సిద్దిరాములు, బాలకిషన్, ప్రభాకర్, ఏకనాథంను శాలువాలతో సన్మానించారు. నాచగోని సిద్దులు, కొప్పురపు సిద్దారెడ్డి, సుంకె కనుకయ్య, కర్ణాకర్‌రెడ్డి, రాజేశ్వర్, కొమురెల్లి శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

చిన్నపెండ్యాల ఉన్నత పాఠశాలలో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991–92లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాల హెచ్‌ఎం గుడిమల్ల సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఇల్లందుల సుదర్శన్, బత్తుల ప్రభాకర్, శ్రీనివాస్, తాళ్లపల్లి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువులు విజేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జయసాగర్, వెంగల్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష నగదును హెచ్‌ఎంకు అందజేశారు.

శ్రీవాణి గురుకుల విద్యాలయంలో..

స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీవాణి గురుకుల విద్యాలయంలో 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం తాము చదువుకున్న పాఠశాల వేదికగా కలుసుకున్న బాల్య స్నేహితులు ఉద్వేగానికి గురయ్యారు. ఉపాధ్యాయులు సంపత్, వీరయ్య, ప్రసాద్‌రావు, రాజిరెడ్డి, డాక్టర్ ఉల్లెంగుల అజయ్‌కుమార్, పవన్‌కుమార్, గోపి, రమేష్, నిరంజన్, గన్ను శారద, బైరగోని శ్రీలత, భవాని పాల్గొన్నారు.


బచ్చన్నపేట: కొన్నె పాఠశాలలో 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు


స్టేషన్‌ఘన్‌పూర్: గురువులతో పూర్వ విద్యార్థులు

ట్రాలీ ఆటో పట్టివేత

బచ్చన్నపేట : ఇసుకను తరలిస్తున్న ట్రాలీ ఆటోను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే హమీద్ ఆదివారం తెలిపారు. ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన ఇట్టబోయిన ప్రవీణ్ ట్రాలీ ఆటోలో మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పాలకుర్తి : మండలంలోని బమ్మెరలో గల వడ్డెర కాలనీలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై లింగారెడ్డి ఆదివారం తెలిపారు. మానుపాటి ఆగయ్య ఇంట్లో ఓర్సు ప్రవీణ్, వరికుప్పల శ్రీకాంత్, ఓర్సు రాజు, ఓర్సు సాగర్, గుటుపర్తి ఐలయ్యలు పేకాట ఆడుతూ రూ.3,200లనగదుతో పాటు ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం

జనగామ : జనగామ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ఆవరణలోని లెక్చర్ గ్యాలరీ–2లో రక్తదాన శిబిరం నిర్వహించారు. పైతాలజీ హెచ్ఓడీ డాక్టర్ అన్వర్ మీయా, డాక్టర్ కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సామాజిక బాధ్యతగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సరిత, దివ్య, రక్త నిధి కేంద్రం అధికారులు, టెక్నికల్, నర్సింగ్‌స్టాఫ్, పారమెడికల్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

కమిటీ ఎన్నిక

తరిగొప్పుల : యాదవ సంఘం హక్కుల పోరాట సమితి అబ్దుల్‌నాగారం గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంభం రమేశ్, ఉపాధ్యక్షుడిగా నరాల కుమార్, కార్యదర్శిగా కాసాని గాలయ్యను ఎన్నుకున్నారు. జల్తార్ మహేందర్, గొలుసుల శ్రీధర్, మేకల రాజు, బుట్టి శ్రీశైలం, కాటం నరేష్, మల్లేష్, చంద్రం, కనకరాజు, సారయ్య పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని మోతె ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆస్పత్రి ఎండీ, ప్రముఖ గైనాలజిస్టు డాక్టర్ అంబిక పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కొడకండ్ల /జఫర్‌గఢ్ : కొడకండ్ల మండలంలోని రేగుల గ్రామంలో రూ.20లక్షల ఉపాధి నిధులతో నిర్మించే సీసీ రోడ్ల పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలోని ఓబులాపూర్‌లో సీసీ రోడ్ల పనులను సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, మాజీ సర్పంచ్ గార్లపాటి నీరాజారెడ్డి ప్రారంభించారు.

పరామర్శ

రఘునాథపల్లి : ఇబ్రహీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గుగులోతు కొమురెల్లి, శివరాత్రి కొమురయ్య, కొలిపాక మల్లేష్, వెంకటేశ్వర్లు, ఆలేటి సిద్దేశ్, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు

జనగామ : స్థానిక పొట్టిగుట్ట మైసమ్మ అమ్మవారిని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారం దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాల మహాసభ స్టేట్ వర్కింగ్ తాటి కుమార్ తదితరులు ఉన్నారు.

వెండి గంగాళం, చెంబు బహూకరణ

పాలకుర్తి టౌన్ : సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి వెండి గంగాళం, అష్టలక్ష్మి చెంబును భక్తుడు బహూకరించినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు తెలిపారు. స్వామివారి పూజ కార్యక్రమాల్లో అభిషేకం నిర్వహించడానికి హనుమకొండకు చెందిన భక్తుడు నాంపల్లి మదనాచారి–లత, కుటుంబ సభ్యులు ఆదివారం గంగాళం,వెండి చెంబును ఆలయానికి అందజేసినట్లు ఈఓ పేర్కొన్నారు.

ఐలయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

పాలకుర్తి : మండలంలోని ఈరవెన్నుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లొంక ఐలయ్య మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి రూ.9,500ల ఆర్థికసాయాన్ని అందజేశారు. నాయకులు సింగిరెడ్డి సత్తిరెడ్డి, అశోక్, గోనె మహేందర్, ముస్కు రాము, బిర్రు వెంకటేశ్వర్లు, తొడుసు అశోక్, అనుముల రమేశ్, పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ఆర్యవైశ్యులు

లింగాలఘణపురం : ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారం అశోక్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శివరామకృష్ణ, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్ రఘునాథపల్లి మండలంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

ముమ్మరంగా లైటింగ్ పనులు

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల బస్ స్టేజీ సమీపంలోని జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం ముమ్మరంగా పనులు చేస్తున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన ఆకుల సాయికిరణ్ కేంద్ర మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఎట్టకేలకు పనులు మంజూరయ్యాయి. 15 రోజుల్లో పనులు పూర్తయి లైట్లు వెలుగుతాయని తెలిపారు.

రేపు అంగడి వేలం

రఘునాథపల్లి : మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే గొర్రెలు, మేకల అంగడికి ఈ నెల 25న ఎంపీడీఓ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె బాలకిషన్, స్పెషల్ ఆఫీసర్ కాకి శ్రీనివాస్‌రెడ్డిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం 9100337237, 7288894730 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

బైకును ఢీకొట్టిన ట్రాక్టర్.. ఇద్దరికి గాయాలు

దేవరుప్పుల : మండలంలోని మాదాపురం చెరువు కట్టపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చౌడూరుకు చెందిన దొంతూరి ప్రవీణ్‌కుమార్, శివకుమార్ బైక్ పై వానకొండయ్య జాతరకు వెళ్లి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలోనే మాదాపురం చెరువుకట్టపై పోచమ్మ గుడి వద్ద ఎదురుగా వస్తున్న ఇటుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో దొంతూరి ప్రవీణ్‌కుమార్, శివకుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఇరువురిని జనగామ ఆస్పత్రికి తరలించారు.

రెయిన్‌బో యూత్‌కు బెస్ట్ అవార్డు

తరిగొప్పుల : వివేకానంద టీచర్స్ అసోసియేషన్ 14వ వార్షికోత్సవ సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలోని అక్కరాజుపల్లి రెయిన్‌బో యూత్ అసోసియేషన్ చేసున్న సేవలను గుర్తించి 2025 ఉత్తమ యూత్ అవార్డును ప్రదానం చేశారు. వందేమాతం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కలపల్లి రవీందర్ చేతుల మీదుగా అసోసియేషన్ అధ్యక్షుడు బోగం అనూప్ షీల్డును అందుకున్నారు. అంకం రాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

నర్మెట : వెల్దండ రాక్‌స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేర్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో జనగామ–సిద్దిపేట జిల్లాల బెస్ట్ యూత్ అవార్డుతో పాటు రూ.5 వేల నగదును వందేమాతం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కళ్లపల్లి రవీందర్ ప్రదానం చేశారు.

క్రీడల్లో రాణించాలి

చిల్పూరు : గ్రామస్థాయి నుంచి క్రీడల్లో రాణించాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని నష్కల్‌లో శాతబోయిన చంద్రయ్య–లసుమమ్మల జ్ఞాపకార్థం గ్రామస్థాయి క్రికెట్ పోటీలను రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ముగింపు పోటీలకు ఎస్సై పాల్గొని ప్రథమ బహుమతిగా రూ.10 వేలు ఛత్రపతి శివాజీ టీం సభ్యులకు అందజేశారు.

అంగన్‌వాడీలకు రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలి

జనగామ రూరల్ : అంగన్‌వాడీ సిబ్బందికి పని భారం తగ్గించి పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎ.రాంబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ధర్మకంచ కమిటీహాల్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాంబాబు, రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి హాజరై మాట్లాడారు. గతేడాది జూలై నుంచి 65 ఏళ్లు నిండిన వారు పనిచేయకుండా ఉన్నారని వారికి ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వక వేతనం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

బిహార్ కూలీలను బంధించిన వారిపై కేసు

రఘునాథపల్లి : కుంటలో చేపలు పట్టేందుకు వచ్చిన బిహార్ కూలీలను చెట్టుకు కట్టేసి, వారిపై చేయి చేసుకున్న వ్యక్తులపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని గోవర్ధనగిరి శివారులోని మహేష్ ప్యాట్స్ అండ్ ఆయిల్ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. కంపెనీలో పని చేసే బిహార్‌కు చెందిన వినోద్‌సహాని, బాలచంద్, విక్రమ్‌కుమార్ మాజీ, సుకట్ మాజీ, రామేశ్వర్ ఐదుగురు కూలీలు శనివారం కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లారు. వారిని గ్రామానికి చెందిన పిట్టల అశోక్, మునిగాల మల్లేశం, దుస్సా కొమురయ్య, ముప్పిడి అశోక్, మరి కొంత మంది గుర్తించి బంధించి చెట్టుకు కట్టేశారు. చేపలు దొంగతనం చేశారని వారి నుంచి రూ.50 వేలు డిమాండ్ చేశారు. వారిని పనికి తీసుకొచ్చిన మేస్త్రీ ప్రసాద్ నుంచి రూ.40 వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించుకున్నారు. అనంతరం వారిని వదిలి పెట్టారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంపెనీ సూపర్‌వైజర్ వెన్న వీరభద్రరావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు.